# సృష్టి - జన జీవన దర్పణం

**రాజా శివానంద (రచయిత - నట సిద్ధాంత కర్త)** **పరిష్కృత లేఖిని**

ఏ పుస్తకమైనా మస్తకానికి గీటు రాయి లాంటిది. అంటే గ్రంథ పఠనం మన తెలివితేటల్ని ఇనుమడింపజేస్తుందనడంలో నిజానికి నిజం.

" సృష్టి - జన జీవన దర్పణం " అనే ఈ గ్రంథానికి సృజనకర్త కేకలతూరి క్రిష్ణయ్య గారు. ఇది ఆయన పరిష్కృత లేఖిని నుండి వెలువడిన పదవ గ్రంథమనుకొంటాను.

సాధారణంగా బాల్యం నుండీ రచనా వ్యాసంగంలో తలమునకలై వ్రాస్తూ రచయితయ్యే వారు కొందరు, హాబీగా అప్పుడప్పుడూ వ్రాస్తూ రచయితనిపించుకునే వారు కొందరు, జీవిత చరమాకంలో రచనలు చేస్తూ రచయితయ్యే వారు కొందరు.

క్రిష్ణయ్య గారు చివరి దశలో రచయితగా మారి అమూల్య గ్రంథాలను పాఠకలోకానికి అందిస్తున్నారు. ఆయన తన జీవికను మూడు దశలుగా విభజించు కొన్నట్టు కనిపిస్తుంది. ప్రథమ దశ చదువు, ఉద్యోగం, ద్వితీయ దశ కుటుంబ సంక్షేమం, తృతీయ దశ - రచనా వ్యాసాంగం. ఈ మూడు దశల్లోనూ, నిస్వార్థంగా, నిజాయితీగా, నిష్కర్షగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించుకొంటూ వచ్చారు. ప్రతి దశలోనూ తాత్కాలీన కార్యకలాపాలను త్రికరణశుద్ధిగా నెరవేరుస్తూనే, పుస్తక పఠనాన్ని కూడా జీవితానికి ఆలంబనగా గుర్తించి అందులోని ఆణిముత్యాలను ప్రోది చేసుకొని తన రచనా వ్యాసాంగానికి ఉపకరణాలుగా భద్రపరుచుకొన్నారు.

ఆయన వెలువరించిన ఏ పుస్తకం చదివినా ఇంత విలువైన సమాచారం తెలుసుకోలేక పోయినందుకు ప్రతి పాఠకుడూ ఆత్మ పరిశీలనలో అంతర్ముఖుడు కాకతప్పదు.

సృష్టి చైతన్య పురోగతి, జన జీవన విస్తరణ, విభిన్న మతాల ఆవిర్భావం, వేదోపనిషత్తుల ధార్మిక మర్మాలూ, హిందూ, ముస్లిం, క్రైస్తవ జనన - మరణ శాస్త్రోచిత విధులు, శాఖోపశాఖలుగా విస్తరించిన భారతీయ సంస్కృతి, ఇంత అనంత విశ్వ నిర్మాణ రహస్యాన్నంతా ఇనుస్టంటు ఫుడ్డులా పాఠకలోకానికి విందొనర్చిన క్రిష్ణయ్య గారి రచనా వైదుష్యం అనితర సాధ్యం.

ఆయన పరిశోధన, పరిశ్రమ ప్రస్తుత సమాజంలో ప్రతి ఇంటా, ప్రతి మనిషినీ ముప్పొద్దులా సరిదిద్దుతూ ముందుకు నడిపించేదే.

**గొట్టిపాటి సత్యవాణి** **సద్గ్రంథం**

ఈ పుస్తకంలో చరిత్ర వుంది, సైన్స్ వుంది, మతం వుంది, మానవత్వం వుంది, ఆచారం వుంది, పెళ్ళి వుంది. పుట్టుక వుంది, చావు వుంది, సంసారం వుంది. సంస్కృతి వుంది. అన్ని విషయాలు కళ్ళకు కట్టినట్లు అందించారు క్రిష్ణయ్య.

ఠాగూర్ రచనల గురించి, వివేకానందుని ఔన్నత్యం గురించి, బుద్ధుడి మంచిదనాన్ని గురించి, మనసుకు హత్తుకునేలా వ్రాశారు. అంతేకాదు నింగిలో ఉన్న నక్షత్రాల దగ్గర నుంచి నేలమీద వున్న జీవరాశులదాకా! అన్ని మతాల వివాహ, ఆచార, వ్యవహారాలు, పంచభూతాల పనితీరు, వాటి అవసరం సృష్టిలో ఎంతవుందో స్పష్టంగా తెలియజేశారు.

ఇది అందరూ చదవవలసిన గ్రంథం. ఇది పలు లైబ్రరీలలో ఉండదగిన గ్రంథం. ముఖ్యంగా కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు సన్నద్ధంమయ్యేవారికి ఈ పుస్తకంలోని విషయాలు ఎంతో వుపయోగపడతాయి.

ఇంత విజ్ఞానాన్ని ఒక పుస్తకం ద్వారా ప్రపంచానికి అందించన ఆ కేకలతూరి క్రిష్ణయ్య గార్కి నా అభినందనలు.

ఒక్క మాటలో చెప్పాలంటే సనాతన, భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి వినిపించేలాగ అక్షరరూపంలో నిరంతరం కేక పెట్టివాడే కేకలతూరి క్రిష్ణయ్య గారు.

ఈ కాలం పిల్లల్ని ఎలా వుంది అని అడిగితే వాళ్ళకు బాగా నచ్చితే చెప్పే సమాధానం 'కేక'!

**మంచాల జాకబ్ విజేంద్రరావు, బి.ఇ.** (యస్.ఇ.- ఎ.పి.యస్.ఇ.బి.)

**శ్రీ కేకలతూరి క్రిష్ణయ్య** గారు రచించిన " **సృష్టి - జన జీవన దర్పణం** " అనే గ్రంథం సృష్టి ఆవిర్భావం నుండి ప్రపంచంలో ప్రస్తుత పరిణామాల వరకు విపులంగా వ్రాశారు. ఇది పరిశోధనాత్మక గ్రంథంగా చెప్పవచ్చు.

సృష్టి చైతన్య పురోగతి, జనజీవన పరిణామాలు, వివిధ మతాల అవ తరణ, వివిధ గ్రంథాల ధార్మిక మర్మాలు, హిందూ, ఇస్లాం, క్రైస్తవ జీవన - మరణ మరియు ఆచార వ్యవహారాల వివరణ ఇందులో ఇవ్వడం జరిగింది. భారతీయ

శాఖోపశాఖల సంస్కృతి మరియు అనంత విశ్వ రహస్యాన్నంతా పాఠక లోకానికి సర్వ రుచులతో మృష్టాన్న భోజనం వలె శ్రీ కృష్ణయ్య గారు అందించారు. వీరి అపారకృషికి నా అభినందనలు.

మతముల బాధ్యతలు, ఆయా మతముల మూల పురుషులు వారి మూల గ్రంథాల వివరాలు, మత సామరస్యం, దైవత్వం, కర్మల ఫలితాలు, నిత్య జీవన విధానం, విశ్వ ప్రేమను గూర్చి చాలా వివరముగా ఈ గ్రంథంలో వివరించ బడింది. ఇన్ని సృష్టి, జనజీవన విలువైన రహస్యాలు, యదార్థ చరిత్రలు ఒక గ్రంథంలో ఇమర్చడం చాలా గొప్ప విషయం.

ఈ " సృష్టి - జన జీవన దర్పణం" గ్రంథం ప్రతి ఒక్కరూ చదవదగింది. విద్యార్థులకు పోటీ పరిక్షలకు పనికి వస్తుంది. అన్ని గ్రంథాలయములలో ఉంచ దగింది. ఆయన అనుభవాన్నికూడగట్టి శ్రీ క్రిష్ణయ్య గారు ఇంతవరకు వైవిధ్యభరితమైన గ్రంథాలను సమాజ శ్రేయస్సు కోరి అందించారు. వీరు ఇప్పడు 75 సంవత్సరాల వయస్సులో కూడా ఓర్పుతో రచన కొనసాగిస్తున్నందుకు అభినందిస్తూ, ఇంకా ఎన్నో రచనలను సమాజానికి అందించే శక్తి, సామర్థ్యాలు కలుగజేయమని దేవుని ప్రార్థించుచున్నాను.

**John Christopher,** Director ,Visual Word Media

**I sincerely appreciate your work.**

**Here is my feedback, I cand't call it a review.**

I deeply appreciate **Mr. Kekalathur Krishnaiah** for the tremementdous hard work he has put in to write a comparative study of religions. Its a herculcan task. I am surprised he not only tried to write about the religious books but also about present day practices in detail. Coming to Christianity, with due respect to the author's sincere effort, I must confess, the author tried his best to explain Christianity and the Bible. But One needs to distinguish between what is from God and what is from Man. Many have unknowingly rerestried the Bible, which is God's self-revelation to man, with their own limitations and interpretations. I would have loved to see this

book not mix up the revelations of God and practices of man. Not every practice of Christians today is Bible based and authentic. There are several practices which are influenced by different factors. But the revelation of God is eternal. Well, I agree, one cannot do justice to all this in one book, thats why the efforts of Mr. Krishnaiah are appreciated though I don't endorse every interpretation in this book, specially in connection with Christianity.

Overall, its good book for a bird's eye-view of different religious.

**ఎం.డి. షఫీ అహ్మద్,** సీనియర్ జర్నలిస్ట్,విజయవాడ

## మానవత్వాన్ని పాదుగొలిపే పుస్తకం

విశిష్ట రచనలతో బహుగ్రంథ రచయితగా అశేష ప్రజాదరణ పొందిన కేకలతూరి క్రిష్ణయ్య గారి తాజా పుస్తకం 'సృష్టి జన జీవన దర్పణం' నిజంగా ఒక అద్భుత ఆవిష్కరణ. ఈ పుస్తకం ద్వారా ఆయనలో నిబిడీకృతమై ఉన్న బహుముఖ ప్రజ్ఞ మరో మారు తేటతెల్లమైంది. స్వభావం రీత్యా, పుస్తక రచనా క్రమం విభిన్నమే అయిన్నప్పటికీ, పుస్తక స్వరూపం కూడా అంతే విశిష్టమైనదని చెప్పవచ్చు. వివిధ మత భావనలకు పుస్తకంలో చోటు కల్పించిన్పటికీ, హెచ్చుతగ్గులకు ఆస్కారం లేకుండా అన్నీమతాల సారాశం పాఠకులకు నేరుగానే చేరిందని చెప్పక తప్పదు.

విభిన్న మత భావనలు, భిన్న ఆధ్యాత్మిక బోధనలు, విరుద్ధ మతాచారాలకు ఒకే పుస్తకంలో చోటు కల్పించడం విఫలప్రయత్నం అనే భావన అందరిలో సర్వసాధారణం. కాని భిన్న మతాల సమాచారాన్ని రచయిత ఎంతో ఓర్పుతో సేకరించారనే చెప్పాలి. సంగ్రహించిన విషయాలను ఎంతో ఒడుపుగా, మరెంతో నేర్పుగా పుటల్లో చేర్చారని అంగీకరించాలి. ఇది ఎంతగానో అభినందించదగిన అంశం.

వ్యక్తిగా తానొక ధర్మావలంబీకుడైనప్పటికీ, పుస్తక రచనా క్రమంలో, రచయితగా ఆయన తన ధర్మం ఎక్కడా తప్పలేదు. మతాల్లోని మౌలిక విషయాలను తనదైన శైలిలో అవగతం చేసుకున్న ఆయన, ఉన్నది ఉన్నట్లుగానే అక్షరయుక్తం చేసే ప్రయత్నం చేశారు. తాను ఎంతగానో శ్రమించి సేకరించిన సమాచారాన్ని, నిస్పాక్షికంగా అవనతం చేశారు.

కులం కుచ్ఛితాలనుంచి, మత దురాభిమానాలనుంచి సామాజాన్ని పరిరక్షించాలనే ఆయనలోని తపన, ఆయన ద్వారా ఈ పుస్తకం రాయించిందని చెప్పడానికి సందేహించనక్కర్లేదు. మతాలన్నీ మానవత్వాన్ని ప్రభోదిస్తున్నప్పుడు, మతాల అనుయాయులుగా మనుషుల మధ్య మానవత్వం పునాదిగా మమతానురాగాలు బలపడాలి. మానవ సమాజంలో పరస్పర స్నేహం, ప్రేమభావం, సోదరభావం, సహిష్ణుకత పాదుకోవాలి.

కాని తద్భిన్నంగా ఒక మతమంటే ఇంకొక మతానికి గిట్టని తనం. ఒక మతాచారికి ఇంకొంక మతం వాడంటే అలుసు. ఎందుకో కారణం చెప్పలేని అసహ్యం. పరస్పరం నిందా రోపణలు,విరుద్ధప్రచారాలు. వీటన్నిటికీ ఒకే ఒక కారణభూతం. ఆయా మతాలవారికి వారి వారి మత ప్రబోధనల పట్ల అవగాహనాలోపం. మతాచారాలు, ధార్మిక వ్యవహారాల పట్ల సంకుచితత్వం. మనుషులు మతాన్ని నామక: ఆచరిస్తున్నారే కాని, ప్రబోధాలను ఆచరణాత్మకంగా పాటించడం లేదనేది నగ్నసత్యం. మతాల మధ్య నెలకొన్న ఇటువంటి కొరతను ఈ పుస్తకం కొంత వరకు తీర్చింది. మనుషుల మధ్య కొలువుతీరిన అగాథాన్ని చాలా మేరకు పూడ్చగల్గింది.

ఈ పుస్తకం చదివిన ఎవరికైనా తాను పుట్టిన మతం గురించే కాక, ఇతర మత ప్రబోధాల గురించి కొంత అవగాహన ఏర్పడుతుంది. పరుల గురించి మెదడులో వారసత్వంగా పేరుకుపోయిన విషప్రభావం క్రమ క్రమంగా తొలిగిపోతున్న అనుభూతి కల్గుతుంది.

ఏ మతమైన మనుషులకు వైషమ్యాన్ని బోధించదు. మతాల మధ్య వైమనస్యాన్ని అంగీకరించదు. మతాలు వేరైనా సారం అన్నింటా ఒక్కటే. అన్ని మతాల మూల ప్రబోధం ఒక్కటే. అది తమ సృష్టికర్తను గురించమని. ఆ ఏకత్వాన్ని అంగీకరించమని. వసుదైక కుటుంబమై కర్మయోగులుగా జీవించమని, సాటి మనిషికి సహాయ పడమని, మనిషి జన్మ ఎత్తినందుకు మనిషిగా బతకమని, మానవత్వం నిలుపమని... మతంలో మంచితనాన్ని, మనిషిలో మానవత్వాన్ని పాదుగొలిపేదే ఈ పుస్తకం, ఇది నిజంగానే సృష్టి జన జీవన దర్పణం..

మానవులారా మీప్రభువుకు భయపడండి.ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి నుంచి పుట్టించాడు. అదే ప్రాణినుంచి దాని జతను సృష్టించాడు.ఇంకా ఆజంట ద్వారా ఎంతోమంది స్త్రీ,పురుషులను అవనిలో వ్యాపింపచేశాడు. (దివ్యఖురాన్ 4:1)

ఎ.యస్.ఖాన్., ఐ.పి.యస్.

(డి.సి.పి. పరిపాలన, విజయవాడ)

## తత్త్వజ్ఞానానికి ప్రామాణిక గ్రంథం

తన మరణానికి ఒక సంవత్సరము ముందు, అనగా 1899లో, తత్త్వవేత్త జర్మనీ దేశస్తుడైన మాక్స్‌ముల్లర్ ‘‘The six systems of Indian Philosophy’’ అనే తన రచనకు స్వయంగా ఉపొద్ఘాతం వ్రాస్తూ తాత్త్వికుడు అనబడే వారు ప్రఖ్యాత పాశ్చాత్యులైన తత్త్వవేత్తలు, అరిస్టాటిల్ 384 - 322 బి.సి., గ్రీస్, ప్లాటో 428-347 బి.సి., గ్రీస్, హిరాక్లిటస్ 534- 475బి.సి.,గ్రీస్, థేల్స్ 624-546 బి.సి., గ్రీస్ Descartes (1596-1650., France) Spinoza (1632-1677., Holland) వంటి తత్త్వజ్ఞులనే కాకుండా భారతీయ వేదాంత, సాంఖ్య రచయితలను చదివి వుండవలెనని పేర్కొన్నాడు. తనకు వయస్సు ఉడిగిందని, యవ్వనంలో తనసాటి రచయితలను, గురువులను సహకరించినట్లు తనకు కూడా సహకరించాలని కుర్రకారును ఆహ్వానించాడు. విరుద్ధ భావజాలం అయినప్పటికీ, భారతీయ తాత్త్వికులు నిర్భయంగా తమ సిద్ధాంతాలను వక్కాణించారని సమస్త లోకానికి ప్రకటించాడు. మాక్స్‌ముల్లర్‌కు ఈ అభిప్రాయం కలగటానికి ఒక కారణం ఏమై ఉండవచ్చునంటే Spinoza కు మునుపు గతించిన పలువురు తాత్వికులు జడము-చేతనము, శరీరము - ఆత్మ వేరు వేరు అని ప్రవచించగా, తన Mein-Kamph గ్రంధములో Adolt Hitler (1889-1945, Germany) చే దూషణకు గురి అయిన డచ్ యూధుడు అయిన Spinoza శరీరం-ఆత్మ వేరు - వేరు కాదంటూ Hegal (1770-1831 Germany) అనే తాత్వికుడికి గతి తార్కిక భౌతిక వాదం ప్రవచించేందుకు దోహదపడి, తద్వారా Karl Marx (1818-1883 Germany) కు తార్కిక భౌతిక వాదం ద్వారా ఆర్థిక కారణాలపై రాజకీయ నిర్మాణాలను రచించేందుకు స్ఫూర్తి నిచ్చాడు. ఈ విధంగా కమ్యూనిజం అవతరించింది. భారతీయ తత్త్వజ్ఞానంలో ఈశ్వర - అనైశ్వర సిద్ధాంతాలు పాశ్చాత్యులకు పూర్వం సైద్ధాంతికరింపబడినప్పటికీ అవి రాజకీయాలకు అతీతంగా ఉండినవి.

అట్టి వయోదశలో వున్న కేలతూరి క్రిష్ణయ్య గారు ఎట్టి సహాయం ఆర్థించకుండానే హిందూ, మహ్మదీయ, జైన, బౌద్ధ, క్రైస్తవ ఆలోచనారీతులను, ఆచార వ్యవహారాలను, జీవన విధానాలకు కొంత జీవ విజ్ఞానం కూడా జోడించి , మాక్స్‌ముల్లర్‌నే కాకుండా మరెందరో తత్త్వజ్ఞులను ఉటంకిస్తూ,

ఇటు భారతీయ తత్త్వజ్ఞానమే కాకుండా, అటు మధ్య ఆసియాలో పరిణమించిన విశ్వాస వ్యవహారాలను, తత్త్వజ్ఞానాన్ని-సూక్ష్మస్థాయిలో విశ్లేషించి, చేసిన ఈ రచన అటు పండితులకూ, ఇటు మిడిమిడిజ్ఞానము గల నాలాంటి విద్యార్థులకూ, పామరులకు సైతం ఒక ప్రామాణిక గ్రంథంలా నిలుస్తుంది. భారతావనిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక వారసత్వాన్ని సరళ పదజాలంలో వ్యవహారిక ఉపయోగార్థం బహుళ జనానికై విశ్లేషించి, క్రోడీకరించి రచించడం సరళమైన ప్రక్రియ కాదు. కలకత్తాలోని వివేకానంద ప్రదర్శనశాలలో వివేకానందుడు R.W.Emerson (1803-1882, American) రచించిన Essays అనే గ్రంథం చదివినట్లు గమనించాను. అట్టి R.W.Emerson ను సైతం క్రిష్ణయ్య గారు ఉటంకించారు. ఇటువంటి విజ్ఞానాన్ని, ముఖ్యంగా హిందు తత్త్వజ్ఞానాన్ని పాశ్చాత్యులకు అందించే ప్రక్రియ -ఇంగ్లాండు దేశస్థుడైన విలియం జోన్స్ (1746-94) తో ఊపందుకుందని చెప్పవచ్చు.. అంతకు మునుపు ఎన్నో భారతీయ తత్త్వ రచనలు పారశీక భాషలో అనువదింపబడి యూరప్ చేరుకున్నాయి. ఇటువంటి ఎందరో మహామహుల జ్ఞానతిమిరంలోంచి కొన్ని బిందువులను ఏరి క్రిష్ణయ్య గారు చేసిన ఈ రచన దివంగత ఆచార్యుడు A.L.Basham చేసిన The wonder that was India అనే రచనను గుర్తు చేస్తున్నది.ఎందరికో భిన్నంగా, సకల విశ్వాసాలను వాసనారహితంగా చదువరి లోగిలికి చేర్చిన క్రిష్ణయ్య గారు ధన్యులు. వారికి తోడ్పడిన వారికి, అనంత వ్యాపితుడు, ఏకం అయిన పరమార్థుడు - అన్ని విదాల ఆదుకోవాలని, ఇటువంటి రచనలలో ఉత్తమత్వాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ. . . !